# అభివృద్ధే లక్ష్యంగా పనిచేశాం

◆ ప్రగతికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

◆ కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

చిన్నంబావి, నవంబర్ 18: కొల్లాపూర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేశామని, ప్రజల కళ్లముందే చేసిన పనులు కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దగడపల్లి, అమ్మాయిపల్లికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించామని, మరోసారి ప్రజలు అవకాశం ఇస్తే మరిన్ని పనులు చేస్తానని అన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అందుకు ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కొల్లాపూర్ కోటపై గులాబీ జెండాను ఎగరవేయాలన్నారు. కార్యక్రమంలో ధారాసింగ్, ఖాదర్‌యాదవ్, ఇంద్రాసేనారెడ్డి, గోపాల్‌నాయుడు, కురుమయ్య, మల్లికార్జున్, ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీలో చేరినవారు ఉన్నారు.

## హర్షన్నతోనే కొల్లాపూర్ అభివృద్ధి

● జూపల్లి ముఖ్య అనుచరుడు బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లోకి..

● కుడికిళ్ల ఉపసర్పంచ్, సీపీఎం నాయకుడితో పాటు పలువురు



బీఆర్ఎస్‌లో చేరిన బాలస్వరూప్‌తో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్, నవంబర్ 18: కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికే సాధ్యమని భావించి పలువురు శనివారం బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పట్టణానికి చెందిన మాజీమంత్రి జూపల్లి ముఖ్య అనుచరుడు బాలస్వరూప్, దళిత బహుజన ఐక్యవేదిక తాలూకా అధ్యక్షుడు కట్టాశ్రీనివాసులు, ఎన్మన్‌బెట్ల వాసి సీపీఎం నాయకుడు జల్లాపురం సురేందర్, కుడికిళ్ల గ్రామ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణ, మరో ఐదుగురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే సింగవట్నంలో ఎమ్మెల్యే మాతృమూర్తి బీరం బిచ్చమ్మ సమక్షంలో అదే గ్రామానికి చెందిన ప్రదీప్, విద్యాకమిటీ చైర్మన్ సూర్యనారాయణసాగర్, విజేయుడు, సత్యం తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ షఫీ ఉల్లా, కాంగ్రెస్ మండల మైనార్టీ ప్రెసిడెంట్ ఫిరోజ్, బీసీ సెల్ తాలూకా ప్రెసిడెంట్ కృష్ణప్రసాద్, హస్తం పార్టీ సీనియర్ నాయకుడు హలీం శనివారం సాయంత్రం కొల్లాపూర్‌లో ప్రజా ఆశీర్వాద సభ వద్ద బీరం సమక్షంలో గులాబీగూటికి చేరారు. కార్యక్రమాల్లో కుడికిళ్లలో పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌రావు, లక్ష్మణ్‌రావు, బంగారయ్య, మాజీ జెడ్పీటీసీ కాటం జంబులయ్య, హరికృష్ణ, రాజేశ్‌గౌడ్, అమీర్ ఉన్నారు.

## జోరుగా ఇంటింటి ప్రచారాలు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 18: మండల పరిధిలోని కల్వకోల్ గంత్రావుపల్లి వెన్నచర్ల చంద్రకళ పెద్ద కార్పాముల గ్రామాల్లో జోరుగా కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే బీరం చేపట్టిన అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే బీరంకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

చిన్నంబావి, నవంబర్ 18: కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో నేడు ఆదివారం జరుగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మండల ప్రజలకు ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రామమ్మ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డిని బలపరుస్తూ సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహిస్తున్నారని, అందుకు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బీరం గెలుపే లక్ష్యంగా పని చేయాలి

కోడేరు నవంబర్ 18: కొల్లాపూర్ అసెంబ్లీ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి బీరం హర్సవర్ధన్‌రెడ్డి గెలుపుకై ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కోడేరులో శనివారం బీఆర్ఎస్ ఎన్నిలక నిర్వహణ పార్టీ కార్యాలయాన్ని నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరూ బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కోడేరుకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 50 మంది నాయకులు కార్యకర్తలు అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## బీఆర్ఎస్‌తోనే సంక్షేమాభివృద్ధి

● మాచినేనిపల్లి సింగిల్‌విండో చైర్మన్ శ్రీనువాసులు

కొల్లాపూర్, నవంబర్ 18: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ నాయకులు, మాచినేనిపల్లి సింగిల్‌విండో చైర్మన్ శ్రీనువాసులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం మండలంలోని ఎన్మన్‌బెట్ల, సింగవట్నం, కుడికిళ్ల, ఎర్రగట్టు బొల్లారం, ముక్కిడిగుండం, నరసింగరావుపల్లితో పాటు పలు గ్రామాల్లో గులాబీశ్రేణుల ఇంటింటి ప్రచారం ఊపందుకున్నది. కార్యక్రమంలో ఎన్మన్‌బెట్లలో ఎంపీటీసీ రజిత భాస్కర్‌గౌడ్, మాజీ సర్పంచులు రంగస్వామి, లక్ష్మణ్‌రావు, సూర్యనాయక్, ఉపసర్పంచ్ రాధనాగరాజు, బీఆర్ఎస్ నాయకులు కుర్మయ్య, సురేందర్‌రావు, రామకృష్ణ, ధర్మయ్య, జ్ఞానేందర్‌గౌడ్, ధర్మయ్యగౌడ్, సింగవట్నంలో ఉపసర్పంచ్ సత్యనారాయణ, నాయకులు జింకల కిరణ్‌కుమార్, గొల్లశ్రీను పాల్గొన్నారు.

## ధూంధాంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ

అభివృద్ధి, సంక్షేమ పాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని కొల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి విజయమ్మ అన్నారు. మండలంలోని బెక్కెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధూంధాం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఆమెకు గ్రామస్తులు, మహిళలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత దారాసింగ్ వహించగా, నాగులు టీం కళాకారులచే ఆటపాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకొందామన్నారు. అనంతరం ధూంధాం కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మధు, నాయకులు గోవింద శ్రీధర్‌రెడ్డి, చిన్నారెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, రాజురెడ్డి, గోపాల్‌నాయుడు, నాగేంద్రం, గ్రామస్తులు పాల్గొన్నారు.



బెక్కెంలో ఇంటింటి ప్రచారంలో బీరం విజయమ్మ

# జోరుగాబీఆ ర్ఎస్ ప్రచారం

● బీరం గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేపట్టిన గులాబీ శ్రేణులు

పెంట్లవెల్లి, నవంబర్ 18 : మండలంలోని జటప్రోల్, గోప్లాపురం, కొండూరు, మంచాలకట్ట, మల్లేశ్వరం తోపాటు మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి తిరిగి ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెలంగాణ రాష్ట్రం అంధకారంలోకి వెళ్తుందని తెలిపారు. ఈనెల 30న జరుగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి, వేయించి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డిని అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్కే ఖాజా, నాగరాజు, విజయ్, మండల నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, పోతుల వెంకటేశ్వర్లు, మతీన్, విజయరామారావు, శేషేంద్రప్రసాద్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

***పాన్‌గల్‌మ ండలంలో...***

పాన్‌గల్, నవంబర్ 18 : మండలకేంద్రంతోపాటు కొత్తపేట, అన్నారం, మాందాపూర్, కేతేపల్లి, బండపల్లి, గోప్లాపూర్, శాగాపూర్, కదిరేపాడు తదితర గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు జోరుగా కారు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్ సర్కారు సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధి చేసే ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామస్వామిసాగర్, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, విండో డైరెక్టర్లు రాజేశ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

***వీపనగండ్లమ ండలంలో..***

వీపనగండ్ల, నవంబర్ 18: కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేయాలని తూంకుంట సింగిల్‌విండో చైర్మన్ రామన్ గౌడ్ అన్నారు. మండలంలోని తూంకుంట, పుల్గర్‌చర్ల, వీపనగండ్ల, కల్వారాలలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, ఎండీ సర్దార్, కరుణాకర్ రెడ్డి, శివ, ఎద్దుల సురేందర్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

***బీరంనుగెలి పించుకుందాం***

కోడేరు, నవంబర్ 18: కోడేరులో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపుకోసం లిటిల్ సోల్జర్స్‌యూత్ సభ్యులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో లక్ష్మీకాంత్, ఆదిసాయిబాబు, మిద్దె రాజు, కొమ్మునరేశ్, రాజు, వై.రాముడు, మల్లేశ్, దర్గయ్య, బాల్‌నాగయ్య పాల్గొన్నారు.



పెంట్లవెల్లి: గోప్లాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

## ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు పూర్తి

● ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ రాములు, ఎమ్మెల్యే బీరం



కొల్లాపూర్‌లో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ రాములు

కొల్లాపూర్, నవంబర్ 18: కొల్లాపూర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం, ప్రచార నిమిత్తం సీఎం కేసీఆర్ ఆదివారం కొల్లాపూర్ సభకు రానున్నారు. పట్టణంలోని ఎల్లూరు రోడ్డులో ఆర్టీసీ బస్ డిపో పక్కన (అయ్యప్ప ఆలయం)ఏడు ఎకరాల విస్తీర్ణంలో సభా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సభకు 50వేలకు పైగా జన సమీకరణ చేయడంలో ఆ పార్టీ నాయకులు నిమగ్నమయ్యారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు సీఎం కేసీఆర్ అలంపూర్ సభ నుంచి నేరుగా కొల్లాపూర్‌కు హెలీకాప్టర్‌లో చేరుకుంటారు. సభా వేదికకు కొద్ది దూరంలోనే ఓ రైతు వ్యవసాయ క్షేత్రంలో హెలీప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. సభకు జనాలను తీసుకొచ్చే వాహనాలను పట్టణానికి మూడు వైపులా పార్కింగ్ చేసేందుకు పోలీసులు ఆ దశగా చర్యలను తీసుకున్నారు.

***సభను విజయవంతం చేయాలి***

కొల్లాపూర్‌లో ఆదివారం జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరవుతున్నారు. ఈ సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి అన్నివర్గాల ప్రజలు తరలివచ్చి ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి పోతుగంటి రాములు, బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రజలకు వేర్వేరుగా పిలుపునిచ్చారు. సభా ఏర్పాట్లను శనివారం మధ్యాహ్నం ఎంపీ రాములు, సాయంత్రం ఎమ్మెల్యే బీరం, రాష్ట్ర పార్టీ నాయకులు రంగినేని అభిలాశ్‌రావు, డాక్టర్ కురుమ విజయకుమార్,గౌరారం వెంకట్‌రెడ్డి,ధారాసింగ్,జిల్లా గొర్రెలకాపరుల సహకార సంఘం అధ్యక్షులు గాలియాదవ్,సింగిల్‌విండో డైరెక్టర్ నాగులపల్లి జగన్మోహన్ రెడ్డితో వచ్చి పరిశీలించారు.